# చిత్తరువు

### గంటి సూర్యప్రకాశరావు

ఆరోజు ఆఫీసునుంచి బయటికి వచ్చేసరికి అయిదు దాటింది. బస్సుకోసం చూస్తూ ఉండగా అర్జంటుగా రావలసిందని రమణారావుగారు పంపిన కబురు జ్ఞాపకం వచ్చి వెంటనే టాక్సీ ఎక్కి రాయపురం పోనివ్వమన్నాను.

రమణారావుగారు వయస్సులో నాకంటె పెద్దవారైనప్పటికీ మా ఇద్దరికీ అదోరకమైన స్నేహం ఏర్పడింది. ఆయన ఇప్పుడు నాకోసం ఎందుకు కబురుపంపారో నాకు తెలుసు. ఈమధ్య ఆయన కొన్న ఒక పాత చిత్రపటం దానికి కారణం. రమణారావుగారికి చిత్రపటాలు, శిల్పవిశేషాలు, పాతవస్తువులు సేకరించటం అంటే ఇష్టం. వాటినిగురించి నాకు చెప్తూ ఉండేవారు కూడా.

ముఖ్యంగా ఈ చిత్రపటాన్ని గురించి నాకు చాలా చెప్పారు. ఈ పటం నాకు చాలా సాధారణమైనదనిపించింది. కాని రమణారావుగారు అదొక నవాబుల కుటుంబానికి సంబంధించినదని, అది చేసి కనీసం అరవైఏళ్ళయినా అయి ఉంటుందని అన్నారు. ఆ పటం అరవైఏళ్ళలోను ఉన్న ఒక నవాబు చిత్రపటానిది. ఫ్రేము కట్టినప్పటికీ బాగా దుమ్ముకొట్టిపోయి ఉంది. ఆ చిత్రంలో విశేషమైన చారిత్రక విషయాలున్నాయని రమణారావుగారి అభిప్రాయం. అందుచేతనే ఇటువంటివాటిలో ప్రవేశమున్న అవధానిని పిలిపించి పరీక్షించమని కోరారు. అదేమిటో ఇవ్వాళ నాకు చెప్పడానికే ఇంత హడావిడిగా కబురుపంపాడని ఊహించాను.

ఇంతలో హార్బర్ దాటి రాయపురంలో ప్రవేశించాను. రమణారావుగారి ఇల్లు సముద్రానికి చాలా దగ్గర. ఆయనకు ఒక కొడుకు తప్ప మరెవ్వరూ లేకపోవటంవల్లా, అతను కూడా మరొకఊళ్ళో పనిచేయటంవల్లా ఆ ఇంట్లో ఒంటరిగానే ఉండేవారు. టాక్సీని పంపించేసి తలుపుతట్టాను. రమణారావుగారే వచ్చి తెరిచారు. ఆయన్ని చూడగానే ఎందుచేతనో కలతచెందిఉన్నట్లు కనిపించారు.

ఆయన "రావోయ్! నీకోసమే చూస్తున్నా"నని ఆహ్వానించారు.

"పటం గురించి అవధాని ఏం చెప్పాడండీ?" అని అడిగాను.

"ఇప్పుడంతా దాని గొడవేకదుటోయ్! అవధాని దానిసంగతి పూర్తిగా కనుక్కున్నాడు. అది షాహిబ్‌పురంలో ఉండే ఓ చిన్న నవాబువంశానికి సంబంధించినదట. బొమ్మలో మనిషి చిన్నప్పుడే దారుణంగా హత్య చేయబడినట్టు కూడా అవధాని చెప్పాడు. ఇవన్నీ పుస్తకాల్ని చూసి చెప్పాడనుకో. కాని అసలు సంగతేమిటంటే నిన్నరాత్రి చిత్రమైన సంఘటన జరిగింది. అవధానికి కూడా కబురు పంపించాను. కొంతసేపట్లో వస్తా"డంటూ రమణారావుగారు లేచి లోపలికెళ్ళి ఆ పటాన్ని తీసుకొని వచ్చారు. అద్దం తీసివేయబడి ఉంది అది. కొంచెం శుభ్రం కూడా చేయబడి ఉంది. దాన్ని నాచేతికిస్తూ "నీకేం కనిపిస్తోందో చెప్పు" అన్నారు ఆయన. నేను జాగ్రత్తగా పరిశీలించాను. క్రింది భాగంలో రెండు మూడు చిన్న బొమ్మలు కనిపించాయి. అసలు బొమ్మపైన ఎవరో పిచ్చిగీతలు చేసినట్లనిపించింది.





ఇంకా జాగ్రత్తగా చూడగా రెండు ఆకారాలు గోచరించాయి. మొదటిది శవాలు వేసుకున్నటువంటి దుస్తులు కలదిగా తెలుస్తోంది. మెడచుట్టూ నడుంచుట్టూ కూడా ఉచ్చు వేసినట్లు బొమ్మ గీసి ఉంది. ప్రక్కన పూర్తిగా ముసుగు కప్పుకున్న ఆకారం కనబడుతుంది. ఎందుచేతనో నాకు అది భయంకరమని తోచింది.

ఎవరండీ గీసిందీ బొమ్మల్ని? అనడిగాను.

"అది తెలియదుగాని, నిన్న రాత్రి నిద్ర పట్టక దీన్ని చూస్తుంటే ఈ బొమ్మలు కదిలాయి. నా కళ్ళను నేనే నమ్మలేదు. అవధానికి చెపితే తనేదో తెలుసుకొస్తానని వెళ్ళాడు. సాయంత్రం తప్పకుండా వస్తానన్నాడు. ఆ పటం ఒక మూల ఉర్దూలో ఏవో అక్షరాలు ఉన్నాయని వాటినిబట్టి తెలుసుకోవచ్చన్నాడు...ఇదుగో అతనే వచ్చినట్టున్నాడు."

అవధాని ఒకప్పుడు కవిత్వం వ్రాసేవాడు. ఇప్పుడు అవన్నీ మానేసి సినిమాలకు పత్రికలకూ వ్రాస్తూ ఉంటాడు. రమణారావుగారికి బాగా స్నేహితుడు. ఇటువంటి విషయాలలో మిడిమిడి జ్ఞానం లేకపోలేదు.

"ఏం రావ్ ఎప్పుడొచ్చావ్...చూశావంట రమణరావుగారూ. పా—లో ఓ పత్రిక ఫైలు తిరగేస్తే ఆ శవాలు ఎలా చచ్చాడో తెలిసింది. గొంతుక పిసికేయటమే కాక పొట్ట మీదకూడా దారుణమైన గాయాలుచేసి చంపేశారటండీ! ఎవరో తెలియలేదుట. పటంలో మూల కనిపించిన ఉర్దూమాటలు ఒకటికి పోలుందాను. అతను ఆవేవో మంత్రాళ్లాగున్నాయన్నాడు, జలాలుద్దీన్ పైన (శవాలు [illegible] తనే)......ప్రయోగంలాగ ఉందన్నాడు..." అవధాని ఇంకా ఏదో చెప్పబోతూ ఉండగా రమణారావుగారు "ఇప్పుడేంచేద్దాం అంటావు అవధానీ?" అన్నారు.

"ఏం చెయ్యటానికేముందీ? సాహేబ్ పురం వందమైళ్ళేగా దీని అంతుకనుక్కుంటాను! మంచి వ్యాసం ఒకటి పత్రికకు వ్రాయొచ్చేమో."

రమణారావుగారు దీనికి మొదట ఇష్టపడలేదు. ఆ పటాన్ని తగులపెట్టేసి దాని సంగతి

(88-వ పేజీ చూడండి)

పూర్తిగా మర్చిపోవాలన్నారు. అవధాని మాత్రం పట్టుపట్టి ఆయన్ను ఒప్పించాడు. ఆ రోజు రాత్రి పదిగంటలగైలుకు సాహేబ్ పురానికి వెళ్ళేటు అక్కడినుంచి రోజూమాకు ఉత్తరం వ్రాసేట్టు చెప్పి రమణరావుగారిచేత ఎలాగయితేనేం ఒప్పించాడు. తనతోపాటు చిత్రాన్ని కూడా తీసికెళ్ళాడు. మళ్ళీ మర్నాడు సాయంత్రం కలుసుకుంటానని రమణారావుగారితో చెప్పి నేను వెళ్ళిపోయాను.

*　　*　　*

రెండు రోజుల తర్వాత అవధాని దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. సాహేబ్ పురంలో ఆ నవాబులకు చెందిన భవనం బాగా పాడుపడి పోయినట్లూ, తానా రాత్రి అందులో గడపటానికి ఏర్పాటు చేసికొన్నట్లూ వ్రాశాడు. అంతేకాక వారి వంశం వారికీ ఊరి ప్రక్కనేఉన్న కొంతమంది నవాబులకూ విరోధాలు ఉండేవనీ అందువల్లనే మేము చూసిన బొమ్మలోని కుర్రాడు ఏదో దుష్ప్రయోగానికి బలి అయ్యాడని అక్కడ చెప్పుకుంటున్నారని కూడా వ్రాశాడు. పాడుపడిపోయిన కట్టడాన్ని వర్ణించాడు. జలాలుద్దీన్ చనిపోయిన చోటు గురించి కొంచెం చెప్పాడు. అదొక విశాలమైన మంటపంవంటిది. దానికి అనుకునే ఉన్నతోటలో ఒకపెద్దపాడుబడిన నుయ్యి, దట్టంగా పెరిగిఉన్న చెట్లూ మొదలైనవి ఉన్నాయి. ఇటువంటి వర్ణనలను మేమెక్కువ పట్టించుకోలేదు. రమణారావుగారు అవధాని మొండితనానికి విసుక్కున్నారు.

*　　*　　*

ఆ మర్నాడు ఉత్తరమేదీ రాలేదు.

# చిత్రరుపు

(23 వ పేజీ తరువాయి)

రమణారావుగారు కొంచెం భయపడ్డాడు. ఆ రాత్రే సాహేబ్ పురానికి బయలుదేరివెళ్ళాలన్నారు. మరుసటిదినం వెళ్ళినట్లయితే నేనుకూడా సెలవుపెట్టి వస్తానన్నాను.

ఆఫీస్‌కు సుమారు పదిన్నరకు రమణారావు గారు టెలిఫోన్ చేశారు. "గావ్రూ! నీకు ఘోరమైన వార్త చెప్పాల్సొస్తోంది!" ఆయన గొంతుకలో ఆందోళనా, విచారమూ స్పష్టంగా ధ్వనించాయి. "పొద్దున్నే మా ఇంటికి ఇద్దరు పోలీసువాళ్ళు వచ్చారు. మన అవధాని చనిపోయినట్లు వార్త వచ్చిందనీ నేను సాహేబ్‌పురం వెళ్ళవలసి ఉన్నదనీ చెప్పారు. ఇప్పుడేంచేద్దాం?" ఈ వార్తకు నేనొక క్షణం నిర్ఘాంతపోయాను. నేను కూడా వస్తానని అప్పుడే అనుమతి తీసుకొని రమణారావుగారివద్దకు వెళ్ళాను. రైలుకోసం ఆగకుండా రమణారావుగారి కారులో బయలుదేరి వెళ్ళాము. దారిలో రమణారావు గారు మరికొన్ని వివరాలు చెప్పాడు. అవధాని హత్య చేయబడినాడనే అనుమానం ఉన్నట్లు పోలీసువారు తెలియబరిచారని అన్నారు. అవధాని డైరీ మొదలైనవాటిని బట్టి తనకు కబురు చేసినట్లుకూడా చెప్పారు.


*　　*　　*

సాహేబ్‌పురం చేరుకునే టప్పటికి సాయంత్రం కావచ్చింది. అదొక చిన్న ఊరు. మనుష్యుల దుస్తులలో, మసీదులలో నవాబుల ప్రభావం తెలుస్తూ ఉంది. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాము. అక్కడ సబ్ ఇన్స్పెక్టర్ రమణారావుగారు స్థితి చూచికొని చాలా సానుభూతి చూపాడు. అవధాని శవాన్ని చూడగానే నాకూ కూడా కొంచెం భయంవేసింది. గొంతు పిసికి చంపేసిన గుర్తులు స్పష్టంగా కనుపిస్తున్నాయి. పొట్టమీదకూడా ఘోరమైన గుర్తులున్నాయి!

"ఇదొక హత్యా కేసేమోనని అనుమానంగా ఉంది" అన్నాడు సబ్ఇన్స్పెక్టరు. ఆ తర్వాత స్టేషన్‌కు వెళ్ళి ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాము. అవధాని కేవలం చరిత్రపరిశోధనకు వచ్చినట్లు చెప్పాము. అవధాని అనుమానాలను గురించి ఏమీ చెప్పలేదు. విచారణ ముగిసేదాకా వెళ్ళవద్దని ఇన్స్పెక్టర్ చెప్పగా, ఆ ఊళ్ళో ట్రావలర్స్ బంగళాలో మకాము చేశాము. రమణారావుగారిని ఈ సంఘటన బాగా కదిల్చివేసింది. మాట్లాడకుండా కుర్చీలో కూలబడిపోయారు. ఆయనతో సంభాషణకు నేను కూడా ప్రయత్నించలేదు.

చీకటి పడుతూ ఉండగా సబ్ఇన్స్పెక్టర్ వచ్చాడు. కొంతసేపు ఇవీ అవీ మాట్లాడిన తర్వాత "నేను ముందు ఈ విషయం ప్రస్తావించలేదు. ఈ ఊళ్ళో కొన్ని వింతకథలు చెప్పుకుంటూ ఉంటారు. కేవలం కథలే అనుకున్నాను. కాని మీ అవధాని గారి డైరీ చదివిన తర్వాత నాకుకూడా అనుమానం తోస్తోంది" అని తికమక పడ్డాడు. ఆ డైరీలో ఉన్నది ఇది:

"రాత్రి 11-30. బాగా వెన్నెలగా ఉంది. బా... లైటు అనవసరమని ఆర్పేశాను. నా ఊహ... త్రం అయిఉండవచ్చు. ప్రతి చెట్టూ భయంకరంగా కనిపిస్తోంది. రావు ఉండి ఉంటే నా భయాన్ని చూసి నవ్వేవాడు. ఏం తోచటం లేదు.

"రాత్రి 11-45. ఆ నూతిని చూసినప్పుడల్లా ఓవిధమైన భయం వేస్తోంది. శంకర నాయర్ ఈ నూతినిగురించే చెప్పాడు. అతన్ని తీసికొనివచ్చి ఉంటే బాగుండే దేమో.

"రాత్రి 12. దూరంగా గంట వినిపిస్తోంది. నూతిలోంచి ఏదో కదుల్తూ వస్తోంది. ఏదో దెయ్యంకాదుకదా! ఇక్కడనుంచి పారిపోదాం అన్నా కాళ్లు ఆడంలేదు. లైటు వేశాను. ఎవరో బురఖా వేసికొన్నట్లుకనిపిస్తోంది. కాని నడక మామూలు మనిషి నడక మాత్రంకాదు. ఇటు నావైపే వస్తోంది. ఇప్పుడేంచెయ్యాలో తెలియటంలేదు. నా బాటరీలైటు ఆ ఆకారంలోనుంచి అవతలున్న గోడమీదపడుతోంది! నామనస్సులో ఒక చిత్రమైన ఊహ కదిలింది. ఆ పటాన్ని తీసి లైటువేసిచూశాను. ఎందుకోగాని ఆ నవాబు ముఖం కనిపించలేదు. దానిబదులు ఏదో పరిచితమైనది మరొకటి కనిపిస్తోంది. అది నా ముఖంలాగే ఉంది! ఇప్పుడు అరచినా నాకు సాయంవచ్చే వాళ్ళెవరూ ఉండరు. ఇక వ్రాసి లాభంలేదు. మీదకు వస్తే ఏదోవిధంగా రక్షించుకోవటానికి ప్రయత్నించాలి..."

* * *

ఇన్స్పెక్టరుగారు "మీరు రావడానికి ముందు శంకరనాయర్ని కలుసుకున్నాను. అతనొక రిటైరు హెడ్ కానిస్టేబులు. మీ స్నేహితుడు అక్కడ రాత్రి గడుపుతానంటే వద్దని వారించాట్ట. చివరికి తననైనా వెంట పెట్టుకెళ్ళమని అడిగాడుట శంకరనాయర్. అవధానిగారు అతన్ని వదిలించుకొనేందుకు గావును, సరే అని ఒప్పుకుని, తానారాత్రి వెళ్ళటంలేదని, మర్నాడు ఇద్దరు కలిసి వెళ్దాం అని పంపించేశాడుట. శంకరనాయర్ మంత్రాలు అవీ ఇవీ తెలిసినవాడు. ఇక్కడ నవాబును గురించి ఉన్న కథలు మీరు వినే ఉంటారు. మీకేం అభ్యంతరం లేకపోతే ఇవ్వాళ రాత్రి దీని అంతు కనుక్కుందాం ......" అన్నాడు.

"తప్పకుండా వెడదాం" అని నేనన్నాను. రమణారావుగారుకూడా సరే నన్నారు... ఆ రాత్రి పదకొండు గంటలకు మేమంతా ఆ భవనానికి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాం.

* * *

శంకరనాయర్కి ఇంచుమించు అరవై సంవత్సరాలున్నా మంచి విగ్రహం. అంతకంటే చాలా చిన్నవాడుగా కనిపిస్తాడు. గిరజాలూ, చందనంతో చిత్రంగా ఉన్నాడు. అవధానికీ తనకూమధ్య జరిగిన సంభాషణను క్లుప్తంగా చెప్పాడు. రమణారావుగారి కారులో ఆ భవనాన్ని చేరుకొనేటప్పటికి పదకొండు దాటింది. అవధాని చెప్పినట్లే ఎక్కడ చూసినా పొదలు, చెట్లు దట్టంగా

తండ్రి-టైమెంత అయిందో చూడిరారా.

కొడుకు - నాకు తెలియదు నాన్నా.

తండ్రి - మళ్లీ పదేళ్ళు వచ్చాయి వెధవకి. పోనీ పెద్దముల్లు ఎక్కడో చిన్నముల్లు ఎక్కడో చూడిరా.

కొడుకు - రెండు ముల్లూ గడియారంలోనే వున్నాయినాన్నా!

కె. వి. సుబ్బారావు (హైదరాబాదు)

పెరిగిపోయి ఉన్నాయి. మంటపం, దాని ప్రక్కన తోట, నుయ్యి, అన్నీ అవధాని వర్ణించినట్లే ఉన్నాయి. "అవధాని శవం దొరికినచోటు ఇదే. జలాలుద్దీన్ శవంకూడా ఇక్కడే దొరికిందని అంటారు" అన్నాడు సబ్ఇన్స్పెక్టరు. అక్కడే ఆ రాత్రి గడపాలని నిశ్చయించాం. రమణారావుగారు తెచ్చిన జంబుఖానా ఒకటి పరచి కూర్చున్నాం.

శంకరనాయర్ సుద్దముక్కతో జంబుఖానా చుట్టూ కొన్ని గీతలు గీశాడు. కొంచెం విభూతికూడా అక్కడక్కడ చల్లాడు. కొన్ని నిమ్మకాయల్ను అమర్చాడు. ఏ పరిస్థితులలోనైనా ఆ గీత దాటివెళ్ళవద్దని చెప్పాడు. "అప్పుడే పదకొండున్నర అయింది" అన్నాడు సబ్ఇన్స్పెక్టర్. ఎందుకో అందరం స్తబ్ధుగా అయిపోయాం. నూతివైపుచూస్తూ కూర్చున్నాం. కొన్ని నిమిషాలు గడిచాయి. "అదిగో చూడండి!" సబ్ఇన్స్పెక్టరు మెల్లిగా అన్నాడు.

"ఎవరూ కదలొద్దు" అన్నాడు శంకరనాయర్. వెన్నెలలో నూతిగోడ స్పష్టంగా కనిపిస్తోంది. లోపలనుంచి మెల్లిగా ఏదో పైకి లేస్తోంది. ముందు గుండ్రంగా, నల్లగా కనిపించింది. తర్వాత ఒక ఆకారం పైకి వచ్చి మా ప్రక్కకు రావటం మొదలుపెట్టింది. సబ్ఇన్స్పెక్టరు తొందరగా టార్చిలైటు వెయ్యబోగా అది అతని చేతిలోంచి జారి, శంకరనాయర్ గీసిన గీతల అవతలికి దొర్లిపోయింది. దాన్ని తీసుకుందామని సబ్ఇన్స్పెక్టరు ముందుకు జరుగబోగా శంకరనాయర్ అతన్ని చెయ్యిపట్టుకుని ఆపాడు.

బురఖాలో ప్రత్యేకంగా భయం కలిగించేదేమీ లేకపోయినా, ఆ ఆకారాన్ని చూస్తూంటే నాకెందుకో భయంవేసింది. అది మామూలుమనిషి నడిచినట్లు లేదు. ఒక్కొక్క అడుగు మెల్లిగా ఒక కొయ్యబొమ్మ వేసినట్లు వేస్తోంది. మేము ఎవ్వరూ మాట్లాడకుండా చూస్తూఉండగా శంకర నాయర్ తనలోతాను ఏదో చదువుకోవడం మొదలుపెట్టాడు. ఇంతలో ఒక చిన్నమబ్బు కప్పేసి అంతా చీకటైపోయింది. రమణారావుగారు నా చెయ్యి గట్టిగా పట్టుకున్నారు. మబ్బు తొలిగేటప్పటికి వెన్నెలలో ఆ ఆకారాన్ని బాగా దగ్గరగా చూశాం. తలపైని నల్లగుడ్డ ఉన్నసందులోంచి ముఖం...ముఖం ఉండవలసిన చోట్లో ఉన్న ఒక పుర్రె కనిపించింది. ఆ పుర్రె ముక్కు, కళ్ళు నల్లని రంధ్రాల్లాగ ఉన్నాయి. రమణరావుగారు మూర్ఛపోయినట్లు నా చేతి పట్టువదలటంవల్ల తెలుసుకున్నాను. ఆ ఆకారం సరిగ్గా గీతదగ్గరకు వచ్చి ఆగిపోయింది. రెండు మూడుసార్లు మెల్లిగా గీతచుట్టూ తిరిగి నూతివైపు నడిచి వెళ్ళిపోయింది: అందులోకివెళ్లి మాయమైపోతుందని అనుకుంటుండగా గోడమీద కూర్చుంది.

"మనకోసం కాచుకునిఉంది చూశారా!" అన్నాడు శంకరనాయర్. అతని కంఠంవిని అదొకసారి త[illegible] మళ్ళీ దాచేసింది. ఆ రాత్రి ఎలా[illegible]మో మాకే తెలియదు. ఎక్కడో [illegible]కోడి కూతవినిపించింది. చీకటి ఇంకా ఉండగానే ఆ ఆకారం మెల్లిగా నూతిలోకి దిగి మాయమైంది. కొంతసేపైన తరువాత శంకర్నాయర్ అనుమతితో అందరం బయటికి వచ్చాం. అప్పటికి రమణరావుగారుకూడా బాగా కూచొన్నారు. నూతిలో ఏముందో చూద్దామని శంకరనాయర్ అనగా వెళ్లి చూశాం. లోపల అంతా చెత్తచేరిఉంది. సాలెగూళ్లు బాగా అలుముకున్నాయి.

* * *

కొన్ని రోజుల తర్వాత ఆ నూతిలో వెతగా పొడుగైన నల్లటిపెట్టె దొరికిందని, అందులో నల్లనిగుడ్డ కప్పబడిఉన్న ఒక అస్థిపంజరం దొరికిందని విన్నాం. ఆ పెట్టె బయటపడిన తర్వాత మళ్ళీ ఆ ఆకారం కనిపించలేదని సబ్ఇన్స్పెక్టరు మాకు రిపోర్టు చేశాడు. ఆ చిత్రపటం ఈరోజుకూ రమణరావుగారి దగ్గర ఉంది. దానిలో బొమ్మలు కూడా కదలడం మానేశాయి. ★